# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES


## మరోసారి ఆశీర్వదించండి

‘‘నేను ఎన్నికల కోసం మాట్లాడే వాడిని కాదు. మన పిల్లల భవిష్యత్తు, భావి తరాల కోసం ఆరాటపడే వాడిని. నిత్యం ప్రజల్లోనే ఉండి, ప్రజల కోసం కష్టపడే వ్యక్తిని. మరోసారి నన్ను దీవిస్తే మీతో ఉండి మీ సంక్షేమం, అభివద్ధి కోసం ఒక నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తా. బీఆర్‌ఎస్ అభివద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటుంటే.. బీజేపీ మాత్రం విధ్వంసాన్ని, విద్వేషాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నది. కాంగ్రెస్ భూకబ్జాదారులను ప్రోత్సహిస్తున్నది. ఎవరు కావాలో తేల్చుకోవాల్సింది ప్రజలే. రాష్ట్రం మరింత అభివద్ధి చెందాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి కేసీఆర్‌ను బలపర్చండి. ఇక్కడికి వచ్చిన లక్ష మంది జనం వచ్చే 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేస్తే ప్రత్యర్థుల గుండెలు అదిరి పోవాలి.

**- గంగుల కమలాకర్, కరీంనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి**

## ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతే..

ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల డిపాజిట్ గల్లంతవ్వడం ఖాయం. స్థానికుడినైన నన్ను గతంలో ఆదరించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు రుణపడి ఉంటా. గతంలో గెలిచిన నాయకులు నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధిని పట్టించుకోలేదు. నేను మేజర్ పంచాయతీగా ఉన్న చొప్పదండిని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి రూ.100 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేస్తున్న. స్థానిక బిడ్డను. నేను లోకల్. ఇక్కడే పుట్టిన బిడ్డను కాబట్టే ఇక్కడ అభివృద్ధి చేసి చూపిస్తున్నా. స్థానికేతరులు వచ్చి ఇక్కడ ఏమీ చేయలేదు. ఇప్పుడు మళ్లీ వచ్చి ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్య పెట్టాలని ప్రయత్నిస్తున్నరు. ప్రజలు ఆలోచించాలి. మీకోసం పని చేసే కేసీఆర్‌ను ముచ్చటగా ముడోసారి ముఖ్యమంత్రిని చేయాలి.

**- సుంకె రవిశంకర్, చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి**



కరీంనగర్: ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్: తెలంగాణచౌక్‌లో మంత్రి గంగుల నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు

..మధ్యపేజీలో



చొప్పదండి: నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తున్న సుంకెరవిశంకర్, చిత్రంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, తదితరులు

# దాఖలు చేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థులు

# అట్టహాసంగా నామినేషన్లు

- కరీంనగర్ నుంచి గంగుల కమలాకర్
- చొప్పదండి నుంచి సుంకె రవిశంకర్
- హుస్నాబాద్ నుంచి వొడితల సతీశ్‌కుమార్
- కోరుట్ల నుంచి కల్వకుంట్ల సంజయ్
- మంథని నుంచి పుట్ట మధు
- రేపటి మధ్యాహ్నం 3గంటలతో నామినేషన్ల స్వీకరణ ముగింపు
- నేడు, రేపు పెద్ద సంఖ్యలో పడే అవకాశం
- ఐదు రోజుల్లో 209 దాఖలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలువురు బీఆర్‌ఎస్ అభ్యర్థులు బుధవారం అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు. ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాల్లో పూజలు చేసి, వేలాది మంది అభిమానులు, కార్యకర్తల మధ్య నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ ఆఫీసులకు ర్యాలీగా బయలుదేరారు. కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్, చొప్పదండిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పండుగ వాతావరణంలో నామినేషన్లు వేశారు. చొప్పదండి, హుస్నాబాద్‌లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో అభ్యర్థులతో కలిసి రిటర్నింగ్ కార్యాలయానికి వెళ్లారు. మంథని, కోరుట్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థులు పుట్ట మధూకర్, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సాదాసీదాగా నామినేషన్ వేశారు. కాగా, ఐదు రోజుల్లో మొత్తం 209 నామినేషన్లు దాఖలవగా, గురు, శుక్రవారాల్లో పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)**



హుస్నాబాద్: ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, పక్కన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

## అభివృద్ధి పథంలో నడిపిస్తా

- హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి విజయం సాధిస్తా
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్
- గౌరవెల్లి నిర్మాణంలో సతీశ్‌కుమార్ కృషి అభినందనీయం
- మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

.. 10లో

## దొంగమాటలను నమ్మద్దు

- కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ లేదు
- కవ్వంపల్లి మాటలకు వారెంటే లేదు
- ఊర్లకు వచ్చే పగటి బిచ్చగాళ్లను తరమికొట్టాలి
- చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి
- మానకొండూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్

.. 14లో



మానకొండూర్ రూరల్ : సదాశివపల్లిలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

## సీఎం కేసీఆర్‌తోనే రైతులకు భరోసా

- అన్ని వర్గాల సంక్షేమం కోసమే బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో
- కల్వల ప్రాజెక్టును మినీ ఎల్‌ఎండీగా మారుస్తా
- రూ.70 కోట్లతో పునరుద్ధరిస్తా
- పల్లెలను సస్యశ్యామలం చేస్తా
- ఏడు సార్లు గెలిపించినా ఈటల ఏమీ చేయలేదు
- అక్కాచెల్లెల్లారా, అన్నాదమ్ముల్లారా.. ఒక్కసారి ఆలోచించండి
- ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి చేస్తా
- జమ్మికుంటను మోడల్ సిటీగా మారుస్తా
- హుజూరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- వీణవంక, జమ్మికుంట మండలాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

.. 11లో



వీణవంక: మల్లన్నపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి